వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

హైదరాబాద్
సోమవారం, 15 ఏప్రిల్ 2024



## ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్**

**మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**

**షాద్ నగర్‌లో ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు**

(షాద్ నగర్ వాయిస్ టుడే ఏప్రిల్ 14) భారతదేశ రాజ్యాంగ నిర్మాత, సామాజిక, రాజకీయ, ఆర్థిక విధానాల నిర్ణేత,ప్రజాస్వామ్య పరిరక్షకుడు, ప్రపంచ మేధావి, అణగారిన వర్గాల ఆరాధ్య దైవం భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి 133 వ జయంతి సందర్భంగా షాద్ నగర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నేతలు బాధే పల్లి సిద్దార్థ, జాంగారి రవి, ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ అట్టడుగు స్థాయి నుండి గొప్ప నేత గా ఎదిగిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అందరికీ ఆదర్శం అని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాతగా దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి భావి తరాలకు స్పూర్తిగా నిలిచిన గొప్ప దార్శనికుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆని అన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భారత దేశానికి దిక్సూచి అని అన్నారు.ఆయన అడుగు జాడల్లో నడిచేందుకు అందరూ కృషి చేయాలి అని అన్నారు. షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌల పల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని అన్నారు. అన్ని వర్గాల ప్రజల కు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు ఎనలేనివి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు వెంకట్ రాంరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు మామిడి శ్యామ్ సుందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు రఘు నాయక్, చల్ల శ్రీకాంత్ రెడ్డి, చెన్నయ్య, బాలరాజు గౌడ్, జమ్రుత్ ఖాన్, బస్వం, దంగు శ్రీనివాస్ యాదవ్, ముబారక్ ఖాన్, బాదేపల్లి సిద్దార్థ, జాంగారి రవి, శ్రీను నాయక్, గోపాల్ నాయక్, ఎరోల్ల జగన్ ,ఎంపీటీసీ సభ్యులు శ్రీశైలం, అంచ రాములు, నల్లమోని శ్రీధర్ , తుమ్మల గోపాల్ ,మన్నే రవి, ఖదిర్, మంగ మధు, అంజి యాదవ్, లింగారెడ్డి గూడ అశోక్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నేతలు ఎరోల్ల జగన్, నాగి సాయిలు, జాంగారి జంగయ్య ,కృష్ణ, శివ , సొలి పూర్ అనిల్, సోలి పూర్ రవి, చించేటి ప్రవీణ్, దళిత సంఘాల నేతలు జనార్ధన్, టెలిఫోన్ వెంకటయ్య, సింగపగ జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి గుడిపల్లి శ్రీనివాస్**

**షాద్ నగర్ లో ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు**



షాద్ నగర్ వాయిస్ టుడే ఏప్రిల్ 14) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి గుడిపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం షాద్ నగర్ పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షాద్ నగర్ పట్టణ ముఖ్య కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి గుడిపల్లి శ్రీనివాస్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం గుడిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతో నేడు అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరిగిందని ఆయన అన్నారు. ఆయన చూపిన మార్గంలో నడవాలని, బాగా చదువుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. దేశంలోని ప్రతీ పౌరుడు స్వేచ్ఛగా జీవిస్తున్నాడంటే అది అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లేనని వివరించారు. ఒక పేద దళిత కుటుంబంలో పుట్టి దేశ రాజ్యాంగాన్ని రచించే స్థాయికి ఎదిగిన అంబేద్కర్ జీవితం భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. ఆ మహనీయుని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని సూచించారు.

## బూర్గుల గ్రామంలో ఘనంగా డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు



(షాద్ నగర్ వాయిస్ టుడే ఏప్రిల్ 14) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని యువజన సంఘం సభ్యులు అన్నారు. ఆదివారం ఫరూఖ్ నగర్ మండల పరిధిలో బూర్గుల గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ఉన్నత శిఖరం..ప్రపంచ మేధావి భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

**జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు**



సూర్యాపేట ,ఏప్రిల్ 14(వాయిస్ టుడే ప్రతినిధి). భారత రాజ్యాంగ నిర్మాతగా భారత దేశ ఔనత్యాన్ని, ప్రజాస్వామ్య స్పూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత జ్ఞాన శిఖరం, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకల సందర్భంగా ఆదివారం స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్ లో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత తో కలసి బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో భారత కీర్తిని పెంపొందింపజేసిన ఒక ఉన్నత శిఖరం భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని, వారి మహోన్నత సేవలు నాటికి, నేటికి స్ఫూర్తి దాయకమని కొనియాడారు. నవ సమాజ నిర్మాణం కోసం రాజ్యాంగం రచించబడిందని , ప్రపంచం గర్వించే విదంగా 32 డిగ్రీలు పొంది దేశానికి మహోన్నతమైన సేవలందించి ప్రపంచ ప్రజాస్వామ్య స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని వివరించారు. వారి మహోన్నతమైన సేవలకు గాను 1990 లో భారత రత్న బిరుదును కేంద్ర ప్రభుత్వం అందించిందని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. తదుపరి కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలో పాల్గొని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహోన్నత వ్యక్తులైన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జీవిత చరిత్రలపై పది వేల పుస్తకాలు ముద్రించి అన్ని వసతి గృహాలు, పాఠశాలలో అందచేస్తామని, అందుకు గాను ముగ్గురితో ఒక కమిటీ వేసి తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఆయన రాసిన పుస్తకాలతో సహా 50 వేల పుస్తకాలతో రాజ్ గృహ అనే అతి పెద్ద లైబ్రరీ ఏర్పాటు చేసి నవ సమాజనికి స్ఫూర్తిగా నిలిచారని, అంతరాల దొంతరలు లేని సమాంతర సమాజం కోసం ఆయన తన జీవితాంతం కృషి చేశారని, అలాగే ఆయన రాజ్యాంగ స్పూర్తిని భావి భారత పౌరులకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఈ. ఓ అప్పారావు, ఆర్.డి.ఓ వేణు మాధవ్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి లలిత, తహశీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, జిల్లా అధికారులు, జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణదేవరాయ మున్నూరు కాపు అన్నదాన కమిటీ కార్యవర్గ సమావేశం



సూర్యాపేట/ మట్టపల్లి: ఏప్రిల్ 14( వాయిస్ టుడే ప్రతినిధి). ఆదివారం సూర్యాపేట జిల్లా, మఠంపల్లి మండలం ,మట్టపల్లి లోని శ్రీకృష్ణదేవరాయ మున్నూరు కాపు అన్నదాన సత్రం కార్యాలయంలో, కన్వీనర్ తోట వెంకయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గత నెల 30-03- 2024న సుమారు 3000 మందికి చేపట్టిన అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కమిటీ వారిని అభినందించారు.అనంతరం మే 21, 22, 23న జరుగు శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణమనకు వచ్చే భక్తులకు మూడు రోజులపాటు అన్నదానం నిర్వహించుటకు గాను ఏకగ్రీవంగా నిర్ణయించి తీర్మానం చేయనైనది.ఫిబ్రవరి , మార్చి నెలలకు సంబంధించిన జమా ఖర్చుల, వివరాలను పరిశీలించి చర్చించి ఆమోదించనైనది. ఈ సమావేశానికిముఖ్యఅతిథిగా మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల రామారావు , కో కన్వీనర్ ఆకుల నాగేశ్వరరావు , బజ్జూరి. నారాయణస్వామి, (గౌరవ సలహాదారులు) కార్యవర్గ సభ్యులు శ్రీమతి రామిశెట్టి. విజయ, రామిశెట్టి. తిరుపతి వెంకయ్య కంబాల. మురళి,రామిశెట్టి. విజయ మాధవి, రామిశెట్టి అప్పారావు, పాడి కాశి, కిలారు కాశీ,గంధం తిరుపతిరావు, అట్లూరి సత్యవతి, బెంబవరపు అచ్యుతరావు, పాడి చిన్న కాశీ తదితరులు పాల్గొన్నారు.



## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

కోదాడ/నడిగూడెం ,ఏప్రిల్14 (వాయిస్ టుడే ప్రతినిధి). భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నడిగూడెం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దున్న శ్రీనివాస్ అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133 జయంతి సందర్భంగా నడిగూడెం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో అత్యున్నత స్థానాలకు ఎదగాలంటే చదువు ఒక్కటే ఏకైక మార్గమని ,ప్రతి ఒక్కరూ చదువు విజ్ఞానంపై దృష్టి పెట్టాలని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అత్యున్నత చదువులు చదివి ప్రపంచ మేధావిగా ఎదిగారని, ఐక్యరాజ్యసమితి సహితం బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతోత్సవాలు జరుపుతున్నాయంటే ఎంతటి మహానుభావుడు అర్థం చేసుకోవాలని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి ఈ దేశంలో ప్రజలందరూ సమానమేనని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలు పేదల కోసం అనేక హక్కులను ఇచ్చినటువంటి గొప్ప వ్యక్తి అని కొనియాడారు. నేడు భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని పెట్టుబడిదారులు దేశ సంపదను దోపిడీ చేస్తున్నారని ఎన్ని చట్టాలు వచ్చినా తప్పించుకొని తమకు అనుకూలమైన విధానాలు తీసుకురావడం దుర్మార్గమని తెలిపారు. నేటికీ అసమానతలు కొనసాగుతున్నాయని అసమానతలు లేని సమాజం కొరకు పోరాడుదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు గోపి, సుధీర్ ,ఉపేందర్, రాంబాబు, చారి, లింగయ్య ,లక్ష్మణ్ ,సందీప్, తదితరులు పాల్గొన్నారు.




## గాలిపాటున గెలిచి పొరపాటున మంత్రి అయ్యారన్న విషయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తుంచుకోవాలి

**బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మనోహర్ రెడ్డి**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బిజెపి పార్టీ కార్యాలయంలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి చేపట్టిన నిరసన దీక్షలో మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు కోరుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం కాదని, బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో అమలు చేయని హామీల కంటే మోసపూరితమైన హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. బిఆర్ఎస్‌పై వ్యతిరేకంతో ప్రజలు బిజెపికి వేద్దామనుకున్నా ఓట్లు పొరపాటున కాంగ్రెస్‌కు పడి అధికారంలోకి వచ్చారన్న విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చేది ప్రధాని మోడీ నేనని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే తెలంగాణకు ఎలాంటి ప్రయోజనం చేయకూరదన్నారు. కాంగ్రెస్ పాలనలో దేశంలో స్కీములు, స్కాములు తప్ప చేసిందేమీ లేదని, గత 10 ఏళ్ల కాలంలో ప్రధాని మోడీ దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచారన్నారు. ప్రపంచ దేశాలలో 11వ స్థానంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను 5వ స్థానానికి తీసుకువచ్చిన ఘనత ప్రధాని మోడిదేనన్నారు. ఎంపీ బండి సంజయ్‌ని విమర్శించే నైతిక హక్కు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు లేదని, అభివృద్ధి విషయంలో ఎంపీ బండి సంజయ్ కి మంత్రి పొన్నం ప్రభాకర్ కు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా పాలనపై దృష్టి పెట్టి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.




## ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు

**ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ దప్పు రవీందర్**

(షాద్ నగర్ వాయిస్ టుడే ఏప్రిల్ 14) కొందుర్గు మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ దప్పు రవీందర్ ఆధ్వర్యంలో ఈరోజు మహనీయులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా గౌ. డా. విశారదన్ మహరాజ్ ఆదేశాలకు మేరకు ఈరోజు కొందుర్గు మండలంలోని ముఖ్య కూడలి చౌరస్తాలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలాబీషేకం చేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యులు రాష్ట్ర నాయకులు బిక్షపతి సార్ మరియు జిల్లా కో కన్వీనర్ మల్లేష్, కార్యదర్శులు పెంటయ్య, శ్రీను, సత్యం, చౌదరి గూడ మండల కన్వీనర్ గిరి జె 3 మండల కన్వీనర్ సాయన్న,మండల కోకన్వీనర్లు రాములు,నరసింహ, నాయకులు సంజీవ, శ్రీను,అశోక్, వెంకటేష్, గోపాల్, నరసింహ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్14) ఆదివారం డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.భారత రాజ్యాంగ నిర్మాత,దళిత హక్కులకు మార్గదర్శకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ డా.భీంరావ్ రాంజీ అంబేద్కర్ ఒక ప్రముఖ భారతీయ న్యాయవాది,ఆర్థిక శాస్త్రవేత్త,రాజకీయ నేత, సంఘసంస్కర్త అని,అంటరానితనం,కుల నిర్మూలన కోసం ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు.

## రైతులు అప్రమత్తంగా ఉండాలి

**విద్యుత్ శాఖ ఏఈ ఎస్ కే సైదా**



కోదాడ/నడిగూడెం :ఏప్రిల్ 14 (వాయిస్ టుడే). రైతులు యాసంగి పొలాలు కోసే తరుణంలో, వేలాడుతున్న విద్యుత్తు వైర్ల విషయంలో, వరి కోత మిషన్లకు తగిలి ప్రమాదాలు జరుగుతున్నాయని, వేలాడుతున్న తీగలు ఉంటే విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలని సూర్యాపేట జిల్లా, నడిగూడెం విద్యుత్ శాఖ ఏఈ, ఎస్ కే సైదా కోరారు. రైతులు పొలాలు కోసిన తర్వాత వరికోయలకు నిప్పు పెట్టడం వలన, ఎండ తీవ్రత, పెనుగాలులకు కిలోమీటర్ల దూరం,మంటలు వ్యాపించి ట్రాన్స్ఫార్మర్లకు మంటలు అంటుకొని తీగలు కాలిపోతున్నాయని , దీని ఫలితంగా కరెంటుకు అంతరాయం ఏర్పడుతుందని,పశువులకు మేతగా ఉపయోగపడే కొయ్యను తగలబెట్టవద్దని, ఏఈ సైదా రైతులను కోరారు.